క్లుప్తంగా

రేషన్ పంపిణీ సమస్య పరిష్కారం

ప్రొద్దుటూరు : 13వ వార్డు పరిధిలోని శ్రీనివాస నగర్‌లో తహసీల్దార్ నజీర్ అహ్మద్ రేషన్ పంపిణీ సమస్యను పరిష్కరించారు. తన వార్డు పరిధిలోని ప్రజలకు రేషన్ సక్రమంగా అందడం లేదని కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా అధికారులకు ఫిర్యాదు చేయడంతో తహసీల్దార్ స్పందించారు. ఎండీయూ ఏర్పాటు చేసి అవసరమైన రేషన్ తెప్పించి ప్రజలకు పంపిణీ చేయించారు.

ఉపాధి పనులపై తనిఖీ సమావేశం

బి.కోడూరు : మండలంలోని పది పంచాయతీల పరిధిలో ఉపాధి హామీ పథకం కింద జరిగిన 1030 పనులకు సంబంధించి సుమారు రూ.6.83 కోట్ల నిధులు ఖర్చు చేశారు. అందుకు సంబంధించి గురువారం బి.కోడూరు వెలుగు సభా భవనంలో విజిలెన్స్ విస్తరణాధికారి యోగీశ్వర్‌రెడ్డి, ఏపీడీ నాగరత్నమ్మ, ఎంపీడీఓ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావీదు, ఎంపీపీ కోడూరుచెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల పాత్ర కీలకం

ప్రొద్దుటూరు : భారత దేశం 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా మారి, సుస్థిర అభివృద్ధి సాధించడంలో సహకార సంఘాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయని డివిజనల్ సహకార అధికారి సురేష్ కుమార్ తెలిపారు. స్థానిక నాగేంద్రనగర్‌లోని సహకార శిక్షణ కేంద్రంలో 70వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ గండేపల్లి శ్రీనివాసరావు, సబ్ డివిజనల్ అధికారులు బ్రహ్మానందరెడ్డి, రాజశేఖర్, విశ్రాంత అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాల్మరాజ్, డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ కృష్ణారెడ్డి, టౌన్ బ్యాంకు సీఈఓ నిరంజన్ రావు, సహకార శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమాఖ్య సభలను జయప్రదం చేయండి

ప్రొద్దుటూరు : నంద్యాలలో ఈ నెల 17, 18, 19 తేదీల్లో నిర్వహిస్తున్న ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బషిరున్నీసా తెలిపారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకురాళ్లు ప్రమీల, సుజాత, హుస్సేనమ్మ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల్లో ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు చేయాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : బ్యాంకులలో ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దుచేయాలని ప్రొద్దుటూరు బ్యాంకు ఎంప్లాయీస్ కో ఆర్డినేషన్ కమిటీ కార్యదర్శి గంగా సుధాకర్ పేర్కొన్నారు. స్థానిక జిన్నారోడ్డులోని కెనరా బ్యాంకు వద్ద గురువారం రాత్రి ఏఐబీఈఏ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ ద్వారా ఉద్యోగాల నియామకంపై నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్యాంకు ఎంప్లాయీస్ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు సుభాన్, గౌతమ్, ప్రవీణ్, కిరణ్‌కుమార్, ప్రభాకర్, హరి, సుజిత తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీతను పఠించాలి

ప్రొద్దుటూరు కల్చరల్ : ప్రతి ఒక్కరూ భగవద్గీతను పఠించాలని శివదర్శనానంద సరస్వతీ మాతాజీ పేర్కొన్నారు. స్థానిక శ్రీకృష్ణగీతాశ్రమంలో నామా ఎరుకలయ్య, నామా కమలాక్షమ్మ ఆరాధనా ఉత్సవాల సందర్భంగా గురువారం రాత్రి భగవద్గీతపై ఆధ్యాత్మిక ప్రవచనాల కార్యక్రమం జరిగింది. ఉదయం శ్రీకృష్ణుని విగ్రహాలకు విశేష అభిషేకాలు చేసి ప్రత్యేకంగా అలంకరించి గీతాపారాయణం చేశారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

బద్వేలు అర్బన్ : పట్టణానికి చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి గానుగపెంట నరసింహులు 6వ వర్ధంతి సందర్భంగా గురువారం స్థానిక పూలబావివీధిలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నగర కార్పొరేషన్ చైర్ పర్సన్ గానుగపెంట రమణమ్మ, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య పాల్గొన్నారు.

● కృతజ్ఞతలు



ఎంవీఆర్ ఆర్టీపీపీగా నామకరణం చేసినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎంవీ రమణారెడ్డి తనయుడు ఎంవీ మురళీధర్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం విజయవాడలో ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, అజయ్‌కల్లాం, ఎనర్జీ సెక్రటరీ కె.విజయానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మల్లేల ఉమ పాల్గొన్నారు. – ప్రొద్దుటూరు

పోలేరమ్మ ఆలయం.. సర్వాంగ సుందరం

శ్రీ పోలేరమ్మవారి ఆలయం సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంది. నూతన శోభతో కళకళలాడుతోంది. సరికొత్త హంగులు, సకల సౌకర్యాలతో అలరారుతోంది. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు జీర్ణోద్ధరణ ప్రతిష్ట ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో 'సాక్షి' అందిస్తున్న ప్రత్యేక కథనం.

- భారీగా నిధుల కేటాయింపు
- నేటి నుంచి జీర్ణోద్ధరణ ప్రతిష్ట ఉత్సవాలు
- భక్తులకు సమకూరనున్న సౌకర్యాలు





నూతనంగా నిర్మించిన శ్రీ పోలేరమ్మ ఆలయం (ఇన్‌సెట్) దేవాలయ ముఖద్వారం

బ్రహ్మంగారిమఠం : మండలంలోని కందిమల్లాయపల్లె, సోమిరెడ్డిపల్లె గ్రామాల మధ్యలో వెలసిన శ్రీ పోలేరమ్మవారు మహిమాన్విత శక్తిగా విరాజిల్లుతున్నారు. కోరిన కోరికలు తీరుస్తూ భక్తులకు కొంగు బంగారంగా నిలిచారు. అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లా నలుమూలల నుంచే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం పాలనా పరిధిలో పోలేరమ్మ ఆలయం పరిఢవిల్లుతోంది.

1943లో అమ్మవారి విగ్రహాన్ని అప్పటి మఠాధిపతి శ్రీ శ్రీనివాసస్వామి ఆశీస్సులతో ప్రతిష్ఠించారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డకు చెందిన భూమా బాలిరెడ్డి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ పోలేరమ్మ భక్తుడు. ఆయన గుడి నిర్మించారు. 2006లో యథాస్థానంలో 2 ఎకరాల్లో ఆలయాన్ని పునర్నిర్మించేందుకు పూర్వపు మఠాధిపతులు శ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వరస్వామి సంకల్పించారు. ఆయన ఆశీస్సులతో పాత ఆలయానికి ఉద్వాసన పలికారు. పక్కనే బాలాలయాన్ని నిర్మించారు. ఆలయ పునర్నిర్మాణం కోసం టెండర్లు పిలిచారు. హైదరాబాద్‌కు చెందిన గణపతి ఆచారి రూ.18 లక్షలకు దక్కించుకున్నారు. గర్భగుడి నిర్మించారు. ప్రాకారాన్ని గోడల ఎత్తు వరకు చేపట్టారు. అనివార్య కారణాలతో పనులు పూర్తి చేయకుండానే ఆయన వదిలేశారు. బెంగళూరుకు చెందిన భక్తుడు మరుగుదొడ్లు నిర్మించారు. శిథిలావస్థకు చేరుకోవడంతో వాటిని కూల్చేశారు.

వేగవంతంగా నిర్మాణాలు

2021 డిసెంబర్‌లో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం ఫిట్‌పర్సన్‌గా సి.శంకరబాలాజి బాధ్యతలు చేపట్టారు. ఆయన మళ్లీ టెండర్లు పిలిచారు. వేగవంతంగా నిర్మాణాలు చేపట్టారు. ఇందుకోసం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం నిధులు కేటాయించారు. రూ.89 లక్షల 50 వేలతో మండపం, మిగిలిన ప్రాకారం నిర్మాణ పనులు పూర్తి చేయించారు. రూ.57 లక్షల 72 వేలతో రక్షణగోడ నిర్మించారు. ముఖద్వారాన్ని రూ.7 లక్షల 27 వేలతో ఏర్పాటు చేశారు. డైనింగ్ హాలు, వంట గదిని రూ.15 లక్షల 69 వేలతో నిర్మించారు. రూ.21 లక్షల 26 వేలతో వాణిజ్య సముదాయాల నిర్మాణం చేపట్టారు. రూ.42 లక్షల 50 వేలతో మూత్రశాల, మరుగుదొడ్ల సముదాయం నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సి.జి.నిధులు రూ.10 లక్షలతో డార్మెటరీని నిర్మించేందుకు టెండర్లు పూర్తయ్యాయి. త్వరలో పనులు ప్రారంభించనున్నారు.


ఇక అన్ని వసతులు

వీటి నిర్మాణాలతో భక్తులకు అన్ని సౌకర్యాలు సమకూరనున్నాయి. గతంలో కనీస వసతులు కూడా లేకపోవడంతో ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారిపోయింది. అమ్మవారిని దర్శించుకునేందుకు గురువారం, ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. ఏటా వైశాఖ శుద్ధ దశమినాడు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన గురుపూజ మహోత్సవాలు జరుగుతాయి. ఆ మరుసటి రోజు వైశాఖ శుద్ధ ఏకాదశి నాడు శ్రీ పోలేరమ్మ జాతర వైభవంగా నిర్వహిస్తారు. భక్తులు బోనాలు, పొంగళ్లు సమర్పిస్తారు.

మూడు రోజుల పాటు ఉత్సవాలు

ఈ నెల 17 నుంచి 19 వరకు ఆలయ జీర్ణోద్ధరణ, అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశారు. పూర్వపు మఠాధిపతులు శ్రీ వీరభోగ వసంత వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. రోజూ వేద పండితులు ప్రత్యేక పూజలు, హోమాలు చేస్తారు. సామూహిక కుంకుమార్చన కార్యక్రమం ఉంటుంది. రోజూ సాయంత్రం, రాత్రి భక్తుల కాలక్షేపం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తారు. చివరి రోజైన 19న ఆలయ జీర్ణోద్ధరణ, అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. వారికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

నిరంతర పర్యవేక్షణ



శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ పోలేరమ్మవారి ఆశీస్సులతో ఆలయ నిర్మాణ పనులను పూర్తి చేయించాను. ఇందుకోసం పారదర్శకంగా టెండర్లు పిలిచాం. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా నిరంతరం పర్యవేక్షించాను. ఆలయ జీర్ణోద్ధరణ, విగ్రహ ప్రతిష్ట ఉత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాను.

– సి.శంకరబాలాజి, ఫిట్‌పర్సన్, శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం

మత్స్య సహకార సంఘం అధ్యక్షునిగా రామయ్య

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల, బి.కోడూరు మండలాల పరిధిలోని 23 చెరువులకు సంబంధించి మత్స్య సహకార సంఘం అధ్యక్షునిగా రెండవ దఫా పోలీస్ రామయ్య గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మత్స్యశాఖ అభివృద్ధి అధికారి కిరణ్ ఆధ్వర్యంలో కాలువకట్ట దగ్గర జరిగిన ఎన్నికల్లో ఆరుగురు డైరెక్టర్లతో సహా అందరూ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం రామయ్య, సంఘ సభ్యులు గురువారం రాత్రి ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డిని కలిసి ఆయనతో కేక్ కట్ చేయించి, శాలువ కప్పి సన్మానించారు. మత్స్య సహకార సంఘానికి సంపూర్ణ సహకారం అందించాలని, ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని రామయ్య ఎమ్మెల్సీ గోవిందరెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు బాష, రాజశేఖర్, కోఆప్షన్ మెంబర్ అల్లా తదితరులు పాల్గొన్నారు.



రామయ్యకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్సీ గోవిందరెడ్డి

శ్రీభాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలి

ప్రొద్దుటూరు : శ్రీభాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ రాయలసీమ ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావంతుల వేదిక రాష్ట్ర కోకన్వీనర్ మహమూద్ మాట్లాడుతూ మద్రాసు రాష్ట్రంలో ఉన్న రాయలసీమను ఆంధ్రప్రదేశ్‌లో కలిపి రాష్ట్రంగా ఏర్పడటానికి పునాది అయిన శ్రీభాగ్ ఒప్పందం ఏర్పడి నేటికి 86 ఏళ్లు అయినా అమలుకు నోచుకోలేదన్నారు. అనంతరం తహసీల్దార్ నజీర్ అహ్మద్‌కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో విరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వరలక్ష్మి, ప్రగతిశీల కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ నాగేంద్ర, సృజన సామాజిక వేదిక కన్వీనర్ శ్రీను, రాయలసీమ మహిళా శక్తి కన్వీనర్ లక్ష్మీదేవి పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

గోపవరం : రైతుల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం అని మండల వ్యవసాయాధికారి అరవిందనాయక్ తెలిపారు. గురువారం ఎంపీపీ ధనలక్ష్మి అధ్యక్షతన మండల అభివృద్ధి కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గోపవరం మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు తీర్మానం ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఏవో అరవిందనాయక్ మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని వ్యవసాయ శాఖ తరఫున జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం అన్ని శాఖల అధికారులు ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి పనుల వివరాలను వెల్లడించారు. సమావేశంలో మండల ప్రత్యేకాధికారి ఎం.నాగరాజ, ఎంపీడీఓ హసీనా, తహసీల్దారు దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ జయరామిరెడ్డి, ఉపాధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, భాగ్యమ్మ, పశువైద్యాధికారులు డాక్టర్ క్రిష్ణవేణి, శిరీష, సర్పంచ్‌లు లక్ష్మీదేవి, శ్రీనివాసులు, ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయశాఖ వివరాలు వెల్లడిస్తున్న ఏఓ అరవిందనాయక్

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

చాపాడు : గ్రంథాలయాలను విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి రవిశంకర్ పేర్కొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం మూడో రోజు గ్రంథాలయ వారోత్సవ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ–2 వంశీకృష్ణ, ఉపాధ్యాయుడు ఆజీజ్ అహమ్మద్, గ్రంథాలయ అధికారి జే.శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని బాలబాలికల గ్రంథాలయంలో గ్రంథాలయోద్యమ నాయకులు అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమరావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రచయిత జింకా సుబ్రహ్మణ్యం, రికార్డు అసిస్టెంట్ ఇబ్రాం సాహెబ్, వెంకట కొండయ్య, రవిచంద్ర, రవిబాబు, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని హౌసింగ్ బోర్డులోని గ్రంథాలయంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగి ముస్కన్ సాహెబ్, గ్రంథాలయ అధికారి భాస్కర్ పాల్గన్నారు.

మైదుకూరు : వనిపెంట గ్రంథాలయంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌస్ లాజం, గ్రంథాలయాల నిర్వాహకురాలు ఎస్.పార్వతి పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : ఓఎల్ఎఫ్ బాలికోన్నత పాఠశాలలో లైబ్రేరియన్ ఆఫ్రిది విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. జేవీవీ జిల్లా కమిటీ సభ్యుడు ఖాశింవలి, హెచ్ఎం విజయరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అట్లూరు : స్థానిక పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి ఎం.సుధాకర్, అట్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అశ్వర్థరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార యాత్రను విజయవంతం చేయాలి

చాపాడు : మైదుకూరులో ఈ నెల 20న జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం సామాజిక సాధికార బస్సు యాత్రపై వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామం నుంచి ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన ప్రజలందరూ సాధికార సమావేశానికి హాజరు కావాలన్నారు. ప్రతి కార్యకర్త ప్రభుత్వ లబ్ధిని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్షుమయ్య, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రామోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం

దువ్వూరు : మైదుకూరులో ఈనెల 20న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రపై శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు మండల కేంద్రంలోని సీవీవీ కల్యాణ మండపంలో సమావేశం ఉంటుందని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి పాల్గొంటారని, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, నాయకులందరూ హాజరు కావాలని కోరారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త నాగిరెడ్డి

సమానత్వం కోసమే సంక్షేమ పథకాలు

ప్రొద్దుటూరు : సమాజంలో పూటకు తిండి లేని వారు కూడా ఎంతో మంది ఉన్నారని, అలాంటి పేదలు మూడు పూటలా అన్నం తినేందుకే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. తద్వారా సమానత్వం ఏర్పడుతుందన్నారు. గోపవరం గ్రామ సచివాలయం–2లో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాలు, ఈ సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల ద్వారా రూ.36,36,32,284 మంజూరైందని వివరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ పాతకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, సర్పంచ్ గద్ద మోష, ఉప సర్పంచ్ రమాదేవి, వైస్‌ఎంపీపీ ఆసం దస్తగిరిరెడ్డి, ఎంపీటీసీలు ఓబయ్య యాదవ్, మంజుల వసుంధర, మాజీ సర్పంచ్ దేవిప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, పంచాయతీ కార్యదర్శి వరికూటి రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కొండయ్య, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

పేదలు ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదంటే..

బ్రహ్మంగారిమఠం : ప్రతి నిరుపేదకు ప్రభుత్వ పథకాలు అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని జెడ్పీటీసీ ఎం.రామగోవిందరెడ్డి తెలిపారు. మండలంలోని పలుగురాళ్ళపల్లెలో ఏపీకి జగనే ఎందుకు సీఎం కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మేకల రత్నకుమార్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జెడ్పీటీసీ మాట్లాడారు. ప్రభుత్వం పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలకు రూ.27.32 కోట్ల నిధులు వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి, సింగల్‌విండో అధ్యక్షుడు నేలటూరు సుబ్బారెడ్డి, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ కూన పులి రాజానాయుడు, ఎంపీడీఓ వెంగమునిరెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి, నాయకులు, పంచాయతీ కార్యదర్శి, వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు కలిగిన లబ్ధిని వివరించాలి

చాపాడు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలన కలిగిన లబ్ధి ప్రతి కుటుంబానికి వివరించాలని మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్య పేర్కొన్నారు. మండలంలోని ఖాదర్‌పల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ.. అన్నవరం పంచాయతీలో ప్రజలకు సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం రూ.20కోట్లు ఖర్చు చేసిందన్నారు. అనంతరం సచివాలయం వద్ద సంక్షేమం, అభివృద్ధి వివరాలను తెలిపే బోర్డును ప్రదర్శించారు. ఇదే క్రమంలో గ్రామంలోని కూడలిలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ రామోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆదరించండి

మైదుకూరు : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆదరించాలని మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర అన్నారు. గురువారం పట్టణంలోని 8, 9 వార్డుల పరిధిలోని 5వ సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో సచివాలయ పరిధిలో పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వై.రంగస్వామి, వైస్ చైర్మన్లు మూలే రేణుక, మహబూబ్ షరీఫ్, వార్డు ఇన్‌చార్జి మూలే భరత్ కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



బ్రహ్మంగారిమఠం : సంక్షేమ పథకాల లబ్ధి బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ

జగనన్నే మళ్లీ సీఎం కావాలి

బద్వేలు అర్బన్ : కులం, మతం, పార్టీ బేధాల్లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలంటే ఏపీకి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే రావాలని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. మండల పరిధిలోని అనంతరాజపురం పంచాయతీలోని లక్ష్మిపాలెం సచివాలయం ఆవరణలో గురువారం 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సచివాలయం పరిధిలోని ఆయా కుటుంబాలకు గడిచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో ప్రత్యక్ష నగదు బదిలీ, పరోక్ష ప్రయోజనాలు కింద చేకూరిన లబ్ధిని తెలిపే బోర్డును ప్రదర్శించారు. అనంతరం సచివాలయం ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర ఏళ్ల కాలంలో సచివాలయ పరిధిలోని కుటుంబాలకు ప్రత్యక్ష నగదు బదిలీ కింద రూ.18.88 కోట్లు, పరోక్ష ప్రయోజనాల కింద రూ.7.14 కోట్లు చొప్పున మొత్తం రూ.27.02 కోట్లు నిధులు జమ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం సచివాలయం పరిధిలోని ప్రజలతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోడపాడురామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ చిన్నపోలిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మల్లేశ్వర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ ప్రసాద్, సర్పంచ్‌లు గంగమ్మ, వేణు, ఉప సర్పంచ్‌లు కుప్పాలరమణ, రవికుమార్‌రెడ్డి, క్రిష్టారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ నూర్జహాన్, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారం

అట్లూరు : మండల పరిధిలోని కుంభగిరి సచివాలయ పరిధిలోని కుంభగిరితోపాటు బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలలో ఎమ్మెల్యే డాక్టరు సుధా గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆమె ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేశారు. ఆయా కుటుంబాలకు నవరత్నాలలో భాగంగా లబ్ధి పొందిన సంక్షేమపథకాల వివరాలతో కూడిన బుక్‌లెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టరు రొండా మల్లికార్జునరెడ్డి, మండల సచివాలయాల కన్వీనరు మణ్యం మల్లికార్జునరెడ్డి, స్థానిక సచివాలయ కన్వీనరు వెంకటసుబ్బారెడ్డి, సర్పంచు గంగమ్మ, ఎంపీటీసీ సభ్యుడు చిన్నా, మండల వైస్సార్‌సీపీ నాయకులు రెడ్డెయ్య, వేణుగోపాల్‌రెడ్డి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కాశినాయన : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాయని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గంగనపల్లె సచివాలయ ఆవరణలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గంగనపల్లె గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలానికి ఇప్పటి వరకు ప్రత్యక్షంగా, పరోక్షంగా రూ.17.70 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి అనే అంశాన్ని ప్రజలకు వివరించాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ హనుమంతరెడ్డి, మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ కె.రమణారెడ్డి, సర్పంచ్‌లు ప్రభాకర్‌రెడ్డి, రాములమ్మ, పిచ్చిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు కుళాయిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సుభాషిణి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.



కాశినాయన : గంగనపల్లెలో పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి



బద్వేలు అర్బన్ : సచివాలయం ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యం

బద్వేలు అర్బన్ : ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రాబోవు ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటే.. పేదల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని దూదేకులవీధి సచివాలయానికి సంబంధించి అమ్మవారిశాలవీధిలోని సత్యమ్మగుడి వద్ద 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు సుందర్‌రామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ యద్దారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మీదేవి శ్రీరాములు, వార్డు కౌన్సిలర్ సమత, వార్డు ఇన్‌చార్జిలు రమేష్ బాబు, చెన్నకృష్ణారెడ్డి, అనిల్, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పోరుమామిళ్ల : అక్కలరెడ్డిపల్లె సచివాలయంలో జరిగిన జగనన్న మళ్లీ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆప్కాస్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ రాజశేఖర్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వరప్రసాదరావు, కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ రవికుమార్ పాల్గొన్నారు.

గోపవరం : రాచాయపేటలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గోపవరం మల్లికార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పుల్లయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ నాగేంద్ర, మాజీ ఎంపీటీసీ సాంబశివారెడ్డి, మాజీ సర్పంచ్ టి.వెంకటసుబ్బయ్య, పార్టీ నాయకులు శివారెడ్డి, హరికృష్ణారెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ తిరుపాలు, మార్కెట్‌యార్డు డైరెక్టర్ వెంకటసుబ్బారెడ్డి, సుందర్ రామిరెడ్డి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

కలసపాడు : మండలంలోని పుల్లారెడ్డిపల్లె సచివాలయ పరిధిలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సగిలిసుదర్శన్, జెడ్పీటీసీ గురివిరెడ్డి, ఎంపీపీ నిర్మలనారాయణ, మండల ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చిత్తారాజశేఖర్‌రెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అట్లూరు : మండల పరిధిలోని ముత్తుకూరు సచివాలయ పరిధిలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. మండల కన్వీనరు ముడమాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండా మాధవరెడ్డి, సచివాలయాల మండల కన్వీనరు మణ్యం మల్లికార్జునరెడ్డి, కామసముద్రం సర్పంచు ఆర్వీ సుబ్బారెడ్డి, వేమలూరు ఉపసర్పంచు మునెయ్య, వైస్సార్‌సీపీ మండల నాయకులు పొన్నవోలు బ్రహ్మానందరెడ్డి, వీరారెడ్డి, రాజారెడ్డి, గంగిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బి.కోడూరు : మండలంలోని పాయలకుంట్ల సచివాలయం పరిధిలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమాన్ని సర్పంచ్ కె.నరసమ్మ అధ్యక్షతన ఎంపీడీఓ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. జెడ్పీటీసీ సంగటిదావీదు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఈఓపీఆర్‌డీ హరిక్రిష్ణ, పంచాయతీ కార్యదర్శి మాబురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బారెడ్డి, రమణారెడ్డి, వెంకటరామయ్య, పిల్లిబోయినవెంకటసుబ్బయ్య, సి.వి.సుబ్బయ్య, రమణారెడ్డి, రామిరెడ్డి, గృహసారథులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.